గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు

విశాలాంధ్ర-మునగపాక: మండలంలో మూలపేట పంచాయతీ పరిధిలో ప్రజలకు తాగునీటికి సమస్య తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని గ్రామ సర్పంచ్ భీశెట్టి గంగ అప్పలనాయుడు తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో ఆంజనేయస్వామి గుడి నుండి కొయిలాడ లక్ష్మీబాయి ఇంటి మీదుగా,భీశెట్టి మురళి ఇంటి వరకు కొత్త పైప్ లైన్ పనులకు శంకుస్థాపన చేశారు. పంచాయతీ సెక్రటరీ మొల్లేటి గంగాధర్,వార్డు మెంబర్లు యల్లపు హైమవతినాయుడు,భీశెట్టి నారాయణమూర్తి, ఆదారి సత్యనారాయణ, ఆదారి సన్యాసి నాయుడు, మొల్లేటి గోవిందరావు, యల్లపు రాజేశ్వరరావు, భీశెట్టి నాగేశ్వరరావు, శరగడం నాగేశ్వరరావు, ఆదారి కాశీరావు, కొయిలాడ లక్ష్మీబాయి, కాండ్రేగుల నాగేశ్వరరావు, ఆదారి జగన్నాథరావు, యల్లపు నాగేశ్వరరావు, శరగడం ఉమా, మురళి, చిన్నప్పలనాయుడు, పైడికొండ,దొడ్డి శ్రీను, భాస్కరరావు, వీరునాయుడు, ఆదారి శివ, బీశెట్టి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ధర్నాకు తరలిన మునగపాక వైసీపీ నేతలు

విశాలాంధ్ర-మునగపాక: ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ నర్సీపట్నంలో నిర్వహిస్తున్న ధర్నాకు మునగపాక వైసీపీ నేతలు యలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ కరణం ధర్మశ్రీ, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్ ఆదేశాల మేరకు భారీగా తరలివెళ్లి,నర్సీపట్నం ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే గణేష్ కు మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షులు ఆదారి గణపతి అచ్చియ్యనాయుడు,వైసీపీ మండల యువజన విభాగం అధ్యక్షుడు బొడ్డేడ లిల్లీ, వైసీపీ నాయకులు పిల్లి అప్పారావు, వైసీపీ మండల ప్రధాన కార్యదర్శి మళ్ల కృష్ణ,యలమంచిలి నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షుడు పోలవరపు రమణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చుక్కపల్లిలో హిందీ వారోత్సవాలు

విశాలాంధ్ర-చీడికాడ: మండలంలోని చుక్కపల్లి ఉన్నత పాఠశాలలో హిందీ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం హిందీ ఉపాధ్యాయులు సుదీర్ ఆధ్వర్యంలో హిందూ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి పాఠశాల హెచ్ఎం బివి రమణ అధ్యక్షత వహించారు కింతలి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ ముఖ్యఅతిథిగా విచ్చేసార ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన బోధన భ్యాస సామాగ్రి అనేక మోడల్స్ ప్రదర్శించారు విద్యార్థులు చేసిన హిందీ సాంస్కృతి కార్యక్రమాలు పలువురిని ఆకర్షించాయి విద్యార్థులకు హిందీ విభాగంలో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేశారు అనంతరం ప్రభాకర్ మాట్లాడుతూ పాఠశాలలో జాతీయ దినోత్సవాలు జరుపుకోవడం వల్ల పిల్లలలో సాంస్కృతిక అభిలాష పెరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాల తదితరులు పాల్గొన్నారు.

ఓటీపీ విధానాన్ని రద్దు చేయాలి





విశాలాంధ్ర-నక్కపల్లి : రిజిస్ట్రేషన్ కోసం వచ్చే వారికి ఓటీపీ విధానాన్ని రద్దు చేయాలని తెలియజేస్తూ నక్కపల్లి దస్తావేజుల సంఘం అధ్యక్షులు డి మురళీకృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్ర దస్తావేజు లేఖరుల సంఘం పిలుపుమేరకు పెన్ డౌన్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు వీసం రామకృష్ణ సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం అప్పలరాజు మద్దతు పలికారు. ఈ సందర్భంగా నక్కపల్లి దస్తావేజు లేఖరుల సంఘం అధ్యక్షులు డి మురళీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేసుకునే వారికి ఓటీపీ విధానాన్ని గత నాలుగు నెలలు నుండి అమలు చేసిందని ఓటీపీ ద్వారా దస్తావేజు తయారుచేసి చెక్ స్లిప్ చేయుటలో తీవ్ర జాప్యానికి గురవుతున్నామని అటు ప్రజలు ఇటు దస్తావేజు లేఖరులు విలువైన సమయాన్ని వృధా అవుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఓటీపీ విధానాన్ని రద్దు చేయాలని ప్రజలకు మెరుగైన సేవలందించే విధంగా సాఫ్ట్వేర్ రూపొందించాలని ఆయన తెలిపారు. అనంతరం సబ్ రిజిస్టర సిహెచ్ నరసింహమూర్తికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దస్తావేజుల సహాయకులు ఎన్వి రమణ జీ నూకరాజు బి రాజు కే సూర్యనారాయణ వి లోకేష్ కెవిఆర్ చౌదరి పి లోవరత్నం ఉపేంద్ర గోవిందు రమేష్ వరహాలు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలకు బాలబాలికల ఎంపిక

విశాలాంధ్ర-కేకోటపాడు: అక్టోబర్లో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడా పోటీలకు బాలబాలికలను ఎంపిక చేయాలని స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు ఎస్వీ పద్మావతి అన్నారు. శుక్రవారం స్కూలు గేమ్స్ ఫెడరేషన్ సమావేశం నిర్వహించారు. మండలంలో ఉన్న అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వ్యాయామ ఉపాధ్యాయులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ అండర్ 14 అండర్ 17 బాల బాలికల టోర్నమెంట్ సెలక్షన్స్ త్వరగా చేపట్టాలని అన్నారు. అక్టోబర్ 4వ తేదీన బాలికలకు , అక్టోబర్ ఆరో తేదీన బాలురకు పోటీలు ఏర్పాటు చేయడానికి సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ప్రధానంగా కబడ్డీ కోకో వాలీబాల్ బ్యాట్మింటన్ చెస్ యోగా అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తామని హెచ్ఎం పద్మావతి తెలిపారు.

నేడు పలు గ్రామాలకు పవర్ కట్

విశాలాంధ్ర-అచ్యుతాపురం : నేడు మండలంలో పలు గ్రామాలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఈఈ రాజశేఖర్, ఏఈ యం శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా లైన్లలలో పనులు చేపడుతున్న కారణంగా మోసయ్యపేట, చోడపల్లి, ఎస్ టిబిఎల్ కాలనీ, అనకాపల్లి రోడ్, యలమంచిలి రోడ్, గాజువాక రోడ్, పూడిమడక రోడ్, రామన్నపాలెం గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు . వినియోగదారులు సహకరించాలని కోరారు .

భూములు తీసుకొని పరిశ్రమలు పెట్టని వారి నుంచి తిరిగి తీసుకోవాలి

భూ నిర్వాసితుల కుటుంబాలను ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

అసెంబ్లీలో మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి: పరిశ్రమల ఏర్పాటు కోసం వేలాది ఎకరాల భూములను ప్రభుత్వం నుంచి తీసుకొని వాటిలో పరిశ్రమలు స్థాపించకుండా ఉన్న వారి వద్ద నుంచి భూములను వెనక్కి తీసుకోవాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అసెంబ్లీలో ప్రస్తావించారు. భూములు ఇచ్చి సర్వం కోల్పోయిన భూ యజమానులు ఎవరైతే ఉన్నారో వారు పూర్తిగా నష్టపోతున్నారని అసెంబ్లీ సాక్షిగా ఆవేదన వ్యక్తం చేశారు. కొట్లాది రూపాయలు భూమి ధరలు పెరుగుతున్నప్పటికీ కనీసం భూమి కోల్పోయిన రైతులకు ఒక ఉద్యోగం కూడా పరిశ్రమ యాజమాన్యాలు ఇవ్వకపోవడం దురదృష్టకరమన్నారు. కనీసం పరిశ్రమంలో అటెండర్ ఉద్యోగం కూడా ఇవ్వడం లేదని అన్నారు. ఈ పరిస్థితి నుండి సవరించి ఒక నిర్దిష్టమైన విధి విధానాలు అవసరం అన్నారు. భూమి కోల్పోయిన కుటుంబానికి ఒక ఉద్యోగం తప్పనిసరి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సుమారు 20 నుంచి 50 వేల ఎకరాలు పరిశ్రమలు తీసుకున్నప్పటికీ ఎటువంటి నిర్మాణం చేపట్టలేదని ఇటువంటివారిపై పరిశ్రమ విధివిధానాలను అమలు చేసి చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై మంత్రి టీజీ భరత్ వివరణ ఇచ్చారు. పరిశ్రమకు ఇచ్చేటప్పుడు డి పి ఆర్ విధానం ప్రకారం ఎవరైతే నిర్మాణం చేపట్టలేదో పరిశీలించి వారికి ఇచ్చిన అగ్రిమెంట్ ప్రకారం నిర్మాణం చేపట్టిన పక్షంలో వారికి నోటీస్ పంపి వెనక్కి తీసుకునే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. పరిశ్రమంలో ఉద్యోగాలు కల్పించేందుకు పరిశ్రమల ద్వారానే ఆయా ప్రాంతంలో స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాల ఏర్పాటు చేసి,శిక్షణ కల్పించి ఉద్యోగులు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని వివరించారు.

రిజిస్ట్రేషన్ వ్యవస్థలో ప్రైమ్ కార్డు విధానం నిలిపివేయాలి...

ఏపీ దస్తావేజులేఖర్ల సంఘం సబ్ రిజిస్ట్రారు కార్యాలయం వద్ద పెన్‌డౌన్ తో నిరసనలు చేస్తున్న దస్తావేజు లేఖరులు

విశాలాంధ్ర-చోడవరం : సెప్టెంబర్ 19, ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రైమ్ కార్డ్ 2.0తో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చోడవరం దస్తావేజు లేఖరుల సంఘం అధ్యక్షుడు వడ్డాది రమేష్ అన్నారు. ఏపీ దస్తావేజులేఖర్ల సంఘం పిలుపుమేరకు చోడవరం సబ్ రిజిస్ట్రారు కార్యాలయం వద్ద శుక్రవారం స్థానిక దస్తావేజులేఖర్ల సంఘం పెన్ డౌన్ చేపట్టి నిరసనలు తెలిపారు. ఈ ఈ సందర్భంగా చోడవరం తాలూకా సంఘం అధ్యక్షుడు వడ్డాది రమేష్ మాట్లాడుతూ నూతన విధానంలో ఓటిపి ల వల్ల, డాక్యుమెంట్ సబ్మిట్ చేసిన తరువాత ఎడిట్ ఆప్షన్ లేకపోవడం వలన తరచూ పలు ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఈ ఓటీపీ విధానం వల్ల అనేక సైబర్ నేరాలు జరిగే అవకాశం వుందని, వినియోగదారులు భయపడుతున్నారని అన్నారు. ఈ సమస్యలను పరిష్కరించమని ప్రభుత్వాన్ని పలుమార్లు కోరినప్పటికీ ఫలితం దక్కలేదన్నారు. నెల్లూరు జిల్లా వ్యాప్తంగా ఈ నెల 15 తేదీ నుండి పెన్ డౌన్ కార్యక్రమం చేస్తుండగా ... వారికి మద్దతుగా ఏ.పి. రాష్ట్ర దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పెన్ డౌన్ కార్యక్రమం చేపట్టామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చోడవరం దస్తావేజు లేఖరుల సంఘం అధ్యక్షుడు వడ్డాది రమేష్, గౌరవాధ్యక్షులు సీతారామయ్య, వైస్ ప్రెసిడెంట్ బొబ్బిలి చంద్రశేఖర్, సెక్రటరీ శ్రీనివాసరావు. జాయింట్ సెక్రటరీ రామారావు, శ్రీనివాసరావు నారాయణరావు, వార్డు మెంబెర్ సంతోష్ , కామిరెడ్డి నాయుడు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్స్ రైటర్స్ పెన్‌డౌన్

విశాలాంధ్ర-యలమంచిలి: రాష్ట్ర డాక్యుమెంట్ యూనియన్‌ల ఆదేశాలు ప్రకారం, తేదీ 19-09-2025 నుండి 20-09-2025 వరకు యలమంచిలి సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్ నందు డాక్యుమెంట్ రైటర్లు పెన్ డౌన్ కార్యక్రమం జరుగుతుంది. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో శెలంశెట్టి నాగశేషు, పిల్లా నాగేశ్వరరావు, శెలంశెట్టి సూర్యప్రకాష్,శానాపతి రాము,ఆర్లె ఉమా పంచదార్ల సురేష్,రావి నూకరాజు, పంచదార్ల లక్ష్మణ, గగనం రమేష్,ఓగిబోయిన శ్రీనివాసరావు, శానపతి శ్రీనివాసరావు, అయిత శ్రీనివాసరావు, చంబాకాయల లోవరాజు,గల్లా వెంకట నాగేశ్వరావు, కోటారు శ్రీరాముల నాయుడు, విట్టా ఆనంద్,దాసరి నానాజీ,అప్పికొండ లోకేష్,ఆళ్ళసోము నాయుడు, తమ్మిశెట్టి జయలక్ష్మి, షేక్ ఖాసీమ్, పిళ్ళా స్వామి, సీత రమణ,

మాడుగులలో దస్తావేజు లేఖర్ల పెన్‌డౌన్

విశాలాంధ్ర-వి.మాడుగుల : తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ దస్తావేజు లేఖర్లు శుక్రవారం మాడుగలలో సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద స్వయం శక్తి దస్తావేజు లేఖర్ల సేవా సంఘం ఆధ్వర్యంలో పెన్ డౌన్ చేసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ అండ్ స్టాంపులు శాఖలో ప్రవేశపెట్టిన ప్రేమ్ 2.0 సాఫ్ట్వేర్‌లో సాంకేతిక లోపాలు వలన ఇబ్బందుల, ఆన్‌లైన్ దస్తావేజు ఎడిటింగ్ ఆప్షన్ తీసివేయుట, కక్షిదారులను ఓటీపీలు అడుగుట, పిడీఈ చేయుట, స్లాట్ బుకింగ్ తదితర సమస్యల వలన దస్తావేజు తయారీ జిఠిలమై తీవ్ర జాప్యం జరుగుతుందన్నారు. కక్షిదారులు, లేఖరులు, విలువైన సమయాన్ని వృధా చేసుకొని ఇబ్బందులు పడుతున్నామన్నారు. సదరు విషయమై డిపార్టుమెంట్ వారికి ఎన్నిసార్లు తెలియజేసినా పరిష్కరించలేదన్నారు. కావున 19, 20 తేదీల్లో పెన్‌డౌన్ నిర్వహిస్తున్నామని, ఇప్పటికైనా తమ సమస్యలు పరిష్కరించాలన్నారు.

పెత్తందారులకు కట్టబెట్టేందుకే పిపిపి విధానం..

కక్షపూరిత రాజకీయాలకు పాల్పడుతున్న కుటమి..

మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ కుటమిపై విమర్శలు

విశాలాంధ్ర-నర్సీపట్నం రూరల్: పెత్తందారులకు కట్టబెట్టేందుకు పిపిపి విధానం తీసుకొచ్చి మెడికల్ కాలేజీలను ప్రైవేటుకు ధారాదత్తం చేస్తున్నారని నర్సీపట్నం నియోజకవర్గం వైసిపి మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ కూటమి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్న విద్యా , వైద్యానికి ఆటంకాలు కలిగిస్తూ నిరంకుశ పరిపాలనను కూటమి ప్రభుత్వం సాగిస్తుందని ఆరోపించారు. మాకవరపాలెం మండలంలోని భీమబోయినపాలెం వద్ద ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ కరణకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్ ఆధ్వర్యంలో నిరసనలు చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్ మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజ్ భవన నిర్మాణ పనులు 60 శాతం వరకు జరిగాయని ఇది కూటమి నాయకుల కంటికి కనిపించకపోవడం విడ్డూరంగా ఉందని

పేర్కొన్నారు. తమ స్వార్థ రాజకీయాల ప్రయోజనాల కోసం పేదలకు అందవలసిన వైద్య విద్య , వైద్యం పై కక్షగట్టి పెత్తందారులకు కట్టబెడుతున్నారని దుయ్యబట్టారు. పేదవారికి మెరుగైన వైద్యంతో పాటు పేద విద్యార్థులు వైద్యులు కావాలని లక్ష్యంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తే ప్రస్తుత ప్రభుత్వ అవి ప్రైవేటుపరం చేయాలనుకోవడం దురదృష్టకరమని తెలిపారు. మెడికల్ కాలేజీ సందర్శనకు వస్తున్న వైసిపి నాయకులను పోలీసులు అడుగడుగున ఆటంకాలు సృష్టిస్తూ బారికాళ్ళతో అడ్డుకున్నారని తెలిపారు. వైసీపీ నాయకులు మెడికల్ కాలేజ్ కు అనేక మార్గాల ద్వారా చేరుకొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలియజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో వైసీపీ నియోజకవర్గ ఇంచార్జి శోభా హైమవతి, అనకాపల్లి సీనియర్ నాయకులు దిలీప్ కుమార్ రాజా, ఉత్తరాంధ్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్లే అనురాధ, జిల్లా యూత్ అధ్యక్షులు ఉల్లేటి వెంకటేష్

పెండింగ్ ఉన్న 6400 కోట్లు స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలి : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-అనకాపల్లి: పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఆర్డీవో కార్యాలయం వద్ద ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి.జీ.ఫణీంద్ర కుమార్ మాట్లాడు తూ. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీఎంబర్స్మెంట్ విడుదల చేయాలని, పి పి పి విధానంలో 17 మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయాలనే ఆలోచన సరైనది కాదని ముఖ్యంగా జిల్లాలో ముగ్గురు ప్రధాన రాజకీయ నాయకులు రాష్ట్ర సభాపతి అయ్యన్నపాత్రుడు ,రాష్ట్ర హోంమంత్రి అనిత , ప్రధానమంత్రితో ఎంతో సన్నిహితంగా ఉంటానని చెప్తున్నా పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ ఉండి కూడా నర్సీపట్నం మెడికల్ కళాశాలను నిర్మించుకోకపోవడం చాలా సిగ్గుచేటని దానిపైన రాజకీయం చేసి ప్రజలకు అటు విద్యనే కాకుండా వైద్యాన్ని కూడా దూరం చేసే పద్ధతిలో ఉన్నారని అదేవిధంగా రేపు జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రజా ప్రతినిధులు విద్యార్థుల సమస్యల పట్ల చర్చించి సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు బి. బాబ్జి మాట్లాడుతూ. ఇప్పటికే రాష్ట్రం అనేక విద్యారంగ సమస్యలతో కొట్టుమిట్టాడు తుందన్నారు రాష్ట్రవ్యాప్తంగా 6400 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్లో ఉంచడం సరైనది కాదని అన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఏ. జగదీష్ జిల్లా ఉపాధ్యక్షులు సింహాద్రి ,ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి రాజు తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

బాబోయ్ సైకిల్ దొంగలు

నునపర్తి జంక్షన్ వద్ద విద్యార్థుల సైకిళ్ల చోరీ

పోలీసులు నిఘా, సిసి కెమెరాలు పెట్టాలని పలువురు విజ్ఞప్తి

విశాలాంధ్ర-పరవాడ : మండలం పరిధి రావాడ పంచాయతీ పరిధిలో బొట్టవానిపాలెం వయా నునపర్తి జంక్షన్ వద్ద సైకిల్ చోరీలు జరుగుతున్నాయి. ఇప్పటికే పలువురి విద్యార్థుల సైకిళ్లను దొంగలించారని విద్యార్థులు చెబుతున్నారు. గొల్లగుంట, రేఖవాణి పాలెం, గొల్లగరువు, ఎన్టిఆర్ కాలనీల నుండి విద్యార్థులు ప్రతీ రోజు సైకిళ్ల పై వచ్చి నునపర్తి జంక్షన్ వద్ద పెట్టుకొని కళాశాలకు వెళ్తుంటారు. గొల్లగుంట గ్రామానికి చెందిన బషీర్ అనే విద్యార్థి పరవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. శుక్రవారం ఉదయం నునపర్తి జంక్షన్ వద్ద సైకిల్ ను పార్కింగ్ చేసి కళాశాలకు వెళ్ళాడు. సాయంత్రం కళాశాల నుండి తిరిగి వచ్చి చూసే సరికి పార్కింగ్ చేసిన ప్రదేశంలో సైకిల్ కనిపించకపోవడంతో కన్నీటి పర్వం అయ్యాడు. ఈ ప్రదేశం అనేక మంది విద్యార్థుల సైకిళ్లు దొంగలించబడు తున్నాయని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా పోలీస్ వారు స్పందించి నునపర్తి జంక్షన్ వద్ద సిసి కెమెరాలు అమర్చాలని, పోలీస్ నిఘా పెట్టాలని విద్యార్థి తల్లిదండ్రులతో పాటు పలువురు కోరుతున్నారు.

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి

ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి జగదీష్

విశాలాంధ్ర-పాయకరావుపేట: మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేయాలనే ఆలోచన ప్రభుత్వం విరమించుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఏ.జగదీష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పాయకరావుపేటలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. జగదీష్ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 100 రోజుల్లో విద్యార్థుల కష్టాలు తీరుస్తామని, విద్యార్థులకు ఏ కష్టాలు కూడా ఉండవని, వారికి అండగా నేనుంటానని హామీ ఇచ్చిన నారా లోకేష్ అవి అమలు పరచకుండా రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని నడుపుతున్నారని మండిపడ్డారు. సూపర్ హిట్ సుపరిపాలన అంటూ సంబరాలు చేసుకుంటున్నారు కానీ విద్యార్థుల కష్టాలు తీర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న రూ.6400 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ప్రభుత్వం విడుదల చేయక గత అసెంబ్లీ సాక్షిగా విడుదల చేసిన రూ.600 కోట్లు కేవలం పేపర్ ప్రకటనకే పరిమితమైందే తప్ప ఏ ఒక్క విద్యార్థి ఖాతాలో జమ కాలేదని మండిపడ్డారు. వైద్య విద్యను ప్రైవేటీకరణ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పన్నిందని పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసే పద్ధతులలో పిపిపి విధానం తీసుకువచ్చి పేద, మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్యను అందరిని ద్రాక్షలాగా ప్రైవేట్ పరం చేస్తుందని మండిపడ్డారు. యువగళం పాదయాత్రలో ప్రస్తుత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ అనంతపురం సాక్షిగా శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ కేంద్రంగా ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని ఇచ్చిన హామీను అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిగ్రీ ఆన్లైన్ విధానాన్ని రద్దు చేసి ఆఫ్లైన్లో నిర్వహించాలని, సకాలంలో డిగ్రీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నేటి విద్యార్థులే రేపటి దేశ పౌరులుగా దేశ రాష్ట్ర రాజకీయ నాయకులుగా ఎదిగేందుకు విద్యాలయాలు ఉపయోగపడుతున్న సందర్భంలో విద్యార్థుల రాజకీయం వైపు వెళ్లకూడదని దురుద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విద్యార్థి సంఘాల నాయకులను విద్యాసంస్థలో ప్రవేశించకుండా తీసుకువచ్చిన ఉత్తర్వులు దేనికి సంకేతం అని ప్రశ్నించారు. చంద్రబాబు విద్యార్థిగా ఉన్నప్పుడు విద్యార్థులు ఉద్యమంలో పాల్గొన లేదా, విద్యార్థులను కలవలేదా, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విద్యార్థులతో మాట్లాడలేదా అని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మేస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి వాటి పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు నవీన్, రాజు, సింహాద్రి, పవన్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

జీవీఎంసీ స్థలాన్ని పరిరక్షించండి

జోనల్ కమిషనర్ కు సిపిఐ వినతి

విశాలాంధ్ర-అనకాపల్లి: పట్టణ నడిబొడ్డులో పోలీస్ స్టేషన్ పక్కన సర్వేనెంబర్ 813 గల రాణా స్థలం అనకాపల్లి జీవీఎంసీకి సంబంధించిన స్థలమని దాన్ని పరిరక్షించాలని సిపిఐ జోనల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసింది. ఈ సందర్భంగా సిపిఐ జోనల్ సహాయ కార్యదర్శి వై ఎస్ భద్రం మాట్లాడుతూ. ఈ స్థలాన్ని గతంలో కొంతమంది ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టడానికి పూనుకుంటే భారత కమ్యూనిస్టు పార్టీ అప్పటి జోనల్ కమిషనర్ శ్రీమతి కనకమహాలక్ష్మి కి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దాంతో జెడ్ సి ఆ స్థలం జీవీఎం కి చెందినది అని దాని ఆక్రమించినా, అక్రమ నిర్మాణాలు చేపట్టినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక బోర్డులు బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ స్థల వివాదం కోర్టులో ఉంది. అప్పటినుండి ఇంతవరకు 813 సర్వేలో నెంబర్లో ఎటువంటి నిర్మాణాలు చేపట్లేదు. కానీ గత కొద్ది రోజులుగా ఆ స్థలంలో ఎగ్జిబిషన్ ఏర్పాట్లు పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. కోట్ల విలువ చేసే గ్రేటర్ విశాఖపట్నం మున్సిపాలిటీకి చెందిన స్థలాన్ని కాపాడవలసిన బాధ్యత అధికారులపై ఉంది. వెంటనే ఎగ్జిబిషన్ ఏర్పాటు పనులను నిలుపుదల చేయాలని, ఆ స్థలంలో ఎటువంటి నిర్మాణ పనులు చేపట్ట కుండా చూడాలని భారత కమ్యూనిస్టు కోరుతుందని తెలిపారు. తక్షణం ఎగ్జిబిషన్ సామాగ్రి ని తొలగించి, నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ నేతలు కోరుబిల్లి శంకర్ రావు, కరణం మాణిక్యాలరావు, మత్తుర్తి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

అండర్ 17 జిల్లా సెపక్ తక్రా సెలక్షన్

విశాలాంధ్ర-గొలుగొండ: ప్రాచీన క్రీడగా పేరుగాంచిన సెపక్ తక్రా ఇప్పుడిప్పుడే భారత దేశంలో ఆదరణ పొందుతుందని మండల విద్యాశాఖ అధికారి 2 కృష్ణ ప్రసాద్ అన్నారు. శుక్రవారం చోద్యం జడ్పీ హైస్కూల్లో అండర్ 17 జిల్లా స్థాయి బాల బాలికల సెపక్ తక్రా సెలక్షన్ ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ 2 కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ప్రాచీన క్రీడగా పేరుగాంచిన సెపక్ తక్రా ప్రస్తుతం భారతదేశంలో ఇప్పుడిప్పుడే ఆదరణ పొందుతుందని తెలిపారు. ఇప్పటివరకు ఇతర దేశాల్లో ప్రాచుర్యంలో ఉన్న ఈ క్రీడను ఇండియాలో కూడా ఆదరణ పెరుగుతుందని తెలియజేశారు. జిల్లాస్థాయి సెలక్షన్లో ఎంపికైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో నిర్వహించే క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు ఎస్ జి ఎఫ్ అడ్మినిస్ట్రేషన్ కార్యదర్శి అచ్చి అమ్మా ఎం జి ఎఫ్ అబ్జర్వేషన్ రాజు, నూకరాజు డివిజన్ కోఆర్డినేటర్ పివి రమణ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సత్తిబాబు రిటైర్డ్ ఉపాధ్యాయులు ప్రభాకర్ రావు మండల వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

జాతీయ యోగా పోటీల్లో రజిత పతకం సాధించిన శ్రీ ప్రకాష్ విద్యార్థి దేవాన్ష్ నాయుడు

విశాలాంధ్ర-పాయకరావుపేట: స్థానిక శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల నందు 9వ తరగతి చదువుతున్న బండారు దేవాన్ష్ నాయుడు జాతీయ స్థాయి అండర్ -17 వ్యక్తిగత యోగా పోటీల నందు ద్వితీయ స్థానం సాధించి రజిత పతకం కైవసం చేసుకున్నట్లు శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్ తెలిపారు. ఈ నెల 13 నుండి 16 వరకు హర్యానా రాష్ట్రం కర్నాల్ పట్టణంలో జరిగిన జాతీయ స్థాయి యోగా పోటీల నందు తమ విద్యార్థి రజిత పతకం సాధించడం గర్వకారణమని తెలిపారు. జాతీయ స్థాయిలో యోగా నందు ప్రతిభ కనబరిచిన దేవాన్ష్ నాయుడు ను విద్యా సంస్థల అధినేత సిహెచ్.వి.కె.నరసింహారావు, వైస్ ప్రిన్సిపల్ ఎం. అపర్ణ, యోగా గురువు సురేష్ తదితరులు అభినందించారు.

నర్సీపట్నం రోడ్డును పరిశీలించిన ఆర్&బి చీఫ్ ఇంజనీర్

విశాలాంధ్ర-యస్.రాయవరం : మండలంలోని అడ్డరోడ్డు జంక్షన్ నుంచి నర్సీపట్నం వెళ్లే రోడ్డును రోడ్డు భవనాల శాఖ చీఫ్ ఇంజనీర్ వీకే విజయశ్రీ పరిశీలించారు. అడ్డరోడ్ నుంచి కోటవురట్ల మండలం రామచంద్రపురం వరకు గతంలోని రోడ్డు పనులు ప్రారంభించి నిలిచిపోవడంతో ఆ రోడ్డును దార్లపూడి వద్ద సీఈ పరిశీలించి తక్షణం రోడ్డు పనులు ప్రారంభించాలని కాంట్రాక్ట్ ఏజెన్సీని ఆదేశించారు. నిబంధనలు ప్రకారంగా రోడ్డును త్వరగా పూర్తి చేయాలని దీనివల్ల ప్రజలకు ఇబ్బందులు ఉండవని సూచించారు . ఈ కార్యక్రమంలో ఈఈ సాంబశివరావు, డిఇ లు నరసింహమూర్తి ,విద్యాసాగర్, ఏఈ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

బల్క్ డ్రగ్స్ పార్క్ రద్దు చేసే వరకు పోరాడండి

మీకు అండగా ఉంటాము: సిపిఎం రాష్ట్ర కార్యదర్శి

విశాలాంధ్ర-నక్కపల్లి : బల్క్ డ్రగ్స్ పార్క్ రద్దు చేయాలని గత ఆరు రోజులు గా రాజయ్య పేట మత్స్యకారులు చేస్తున్న రిలే నిరాహారదీక్షలకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనువాసరావు, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాధం మద్దతు ప్రకటించారు. రాజయ్యపేట మత్స్యకారులు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనువాసరావుకు, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాధం, సిపిఎం జిల్లా కార్యదర్శి జీ.కోటేశ్వరరావు లకు సాంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు,తల పై సవతన (టోపీ),కత్తవా(తెడ్డి),వల,బుట్ట లు ఇవ్వడం జరిగింది. అలాగే రాజయ్య పేట గ్రామానికి చెందిన కోడ వెంకటేష్ రాజయ్య పేట మత్స్యకారులు చేస్తున్న పోరాటాన్ని బలపరుస్తూ పాట వ్రాసి, పాడిన సీడీని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర హోం శాఖ మంత్రి నియోజకవర్గం లో మత్స్యకారులు బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు చేయవద్దని గత ఆరు రోజులు గా శాంతియుతంగా రిలే నిరాహారదీక్షలు చేస్తుంటే ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. అధికారంలో కి రాగానే ప్రతి పక్షంలో చెప్పిన మాటలు, ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి మత్స్యకారులు జీవితాలు నాశనం చేస్తారా అని ప్రశ్నించారు. బల్క్ డ్రగ్స్ ఏర్పాటు కు రాష్ట్రంలో ప్రజలు ఎక్కడా అంగీకరించలేదని, అటువంటిది ఇక్కడ ఎలా ఏర్పాటు చేస్తారని ఇక్కడ మత్స్యకారులు జీవించాల్సిన అవసరం లేదా అని ప్రశ్నించారు. నేటికీ కూడా కేంద్ర పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ అనుమతులు లేకుండా, నిర్మాణాలకు రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అనుమతులు కూడా లేవని, పూర్తి స్థాయిలో భూ సేకరణ చేపట్టకుండా చట్టాలను ఉల్లంఘించి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారని ఇది ఎట్టి పరిస్థితుల్లోనూ చెల్లదని తెలిపారు, మీరు ఐక్యంగా పోరాడండి మీకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాధం, సిపిఎం జిల్లా కార్యదర్శి జీ.కోటేశ్వరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, నాయకులు ఎరుపల్లి నాగేష్, ఎం.మహేష్ బాబు,పి.సత్తయ్య,బి.గుర్రన్న,పి.బుజ్జి,జీ.స్వామి, సోమేష్,పి.తాతీలు, డి.నానాజీ,పి.స్వామి,ఎం.సూరిబాబు, ఎం.రాంబాబు పాల్గొన్నారు.

యస్. రాయువరంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-యస్ .రాయవరం : మండల కేంద్రం ఎస్.రాయవరంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. స్వస్థ నారి స శక్తి పరివార్ లో భాగంగా మహిళల ఆరోగ్య రక్షణ కొరకు సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో పలువురు మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి క్యాన్సర్ టీబీ లెపర్సీ పరీక్షలు చేయడం జరిగింది. క్యాన్సర్ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారి వాసంతి సూచనలు చేశారు. షుగర్, బివి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. సుమారు 250మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్య శిబిరాన్ని ఎంపీడీవో మీనా కుమారి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి టీ. నాగేశ్వరరావు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

విశాలాంధ్ర-చోదవరం: మండలంలోని గోవాడ జడ్పీ హై స్కూల్ నందు విద్యార్థులకు శుక్రవారం కంటి పరీక్షలు నిర్వహించారు. జిల్లా అందత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో జడ్పీ హై స్కూల్లో 440 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించగా, 40 మంది విద్యార్థులు వివిధ కంటి సమస్యలను ఎదుర్కొంటున్నట్లు వైద్యులు గుర్తించారు. వీరిలో 30మంది విద్యార్థులకు త్వరలో ఉచితంగా కళ్లద్దాలు అందించటం జరరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్. ఎం. వీవీ శేషుబాబు, స్కూల్ అసిస్టెంట్ (స్పెషల్ ఎడ్యుకేషన్) వరప్రసాద్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

యూరియా పంపిణీని పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి

విశాలాంధ్ర-యస్.రాయవరం : మండలంలోని గెద్దపాలెం, దార్లపూడి తదితర గ్రామాల్లో రైతు సేవా కేంద్రాల్లోని పంపిణీ చేస్తున్న యూరియాను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బి. మోహన్ రావు పరిశీలించారు. శుక్రవారం స్వయంగా ఆయన ఆ గ్రామాల్లో రైతులను కలిసి యూరియా పంపిణీ గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సకాలంలో రైతులకు యూరియాను అందుబాటులో ఉంచమన్నారు .యూరియా వినియోగంలో వ్యవసాయ శాఖ అధికారులు సూచనలు పాటించాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

అద్వాన్న రోడ్లును పరిశీలించిన ఆర్ అండ్ బి అధికారులు

విశాలాంధ్ర-చోదవరం: చోడవరం నియోజవర్గంలో అధ్వాన్నంగా తయారైన ప్రధాన బి.ఎన్. రోడ్ల దుస్థితిని శుక్రవారం ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ వి.కె. విజయశ్రీ పరిశీలించారు. స్తానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు ఆదేశాల మేరకు ఆర్ అండ్ బి ఎస్.ఈ. విజయశ్రీ గంధవరం నుండి రోలుగుంట వరకు గల బి.ఎన్. రోడ్డు దుస్థితిని పరిశీలించారు. గతంలో రోడ్ల దుస్థితిపై ఫోరం ఫర్ బెటర్ చోడవరం, న్యాయవాదులు అధికారులు కోర్టును ఆశ్రయించారు. అధికారులు వెంట స్థానిక ఆర్ అండ్ బి అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఒకట్రెండు వార్డులలో విజయ్ సుడిగాలి పర్యటన

విశాలాంధ్ర-నర్సీపట్నం : నర్సీపట్నం 1వ, 2వ వార్డులలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదేశాల మేరకు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ శుక్రవారం స్వయంగా పర్యటించారు. ఈ సందర్భంగా బీసీ కాలనీలోని చింతకాయల వరహాల దొర విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పర్యటనలో బీసీ కాలనీలోని మహిళలు పారిశుద్ధ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నట్లు విజయ్ దృష్టికి తీసుకెళ్లారు. చెత్తను తీసుకెళ్లడానికి మున్సిపాలిటీ చెత్త ట్రాక్టర్ రాకపోవడం వల్ల తీవ్ర సమస్యలు ఎదురవుతున్నాయని వారు తెలిపారు. సమస్య తెలుసుకున్న విజయ్ మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్ చిట్టిబాబును పిలిపించి ట్రాక్టర్ ఎందుకు రాకపోతుందో ప్రశ్నించారు. స్పీకర్ గత సంవత్సరం ఆరు నెలల కాలంలో సుమారు రూ.22 కోట్ల రూపాయలతో నర్సీపట్నం అభివృద్ధి చేస్తుంటే, ఇంకా ప్రజలు సమస్యలు ఎదుర్కోవడం బాధాకరమని పేర్కొన్నారు. తప్పనిసరిగా ప్రతి వార్డులో చెత్త ట్రాక్టర్ రావాలని శానిటరీ ఇన్స్పెక్టర్‌ను ఆదేశించారు. అదేవిధంగా డ్రైనేజీ నీరు రోడ్లపై కి రావడం వల్ల స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి, సచివాలయ సిబ్బందిపై విజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్లపై నీరు నిల్వ ఉండటం వలన డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వచ్చే అవకాశముందని, తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. బీసీ కాలనీలో శిథిలావస్థలో ఉన్న హాస్టల్‌లో రాత్రిపూట అసాంఘిక చర్యలు జరుగుతున్నట్లు మహిళలు, స్థానికులు విజయ్ దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే పట్టణ సిఐకి ఫోన్ చేసి, ప్రతిరోజూ పాట్రోలింగ్ వాహనంతో పాటు గస్తీ నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆదేశాల మేరకు "ప్రజల వద్దకే ప్రభుత్వం అన్న విధంగా ఈరోజు వార్డుల్లో పర్యటించి సమస్యలు తెలుసుకున్నాం అని అన్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాం" అని తెలిపారు. వార్డులలో లో-వోల్టేజ్ సమస్య ఎక్కువగా ఉంటుందని తన దృష్టికి తీసుకువచ్చారని, ఈ విషయంపై ఎలక్ట్రికల్ డి.ఇ., ఏ.ఇ., ఏ.డి.లతో చర్చించి రేపటి నుంచే అవసరమైన ట్రాన్స్ఫార్మర్లను మార్చి సమస్య పరిష్కారం చేయనున్నట్లు తెలిపారు . అలాగే వార్డులలోని ఎలక్ట్రికల్ వైర్లు కిందకి ఉండటంతో ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని, వాటిని కూడా తక్షణమే సరిచేయాలని ఆదేశించినట్లు తెలిపారు. అంతేకాకుండా తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఇచ్చిన ఇంటి పట్టాలు చాలావరకు చేతులు మారిపోవడం వల్ల చాలామంది పట్టాలు లేకుండానే నివసిస్తున్నారని గుర్తించారు. ఈ సమస్యను స్థానిక ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్లినట్లు, మరో నెల-రెండు నెలల్లో పరిష్కారం చూపించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డు, మరియు 2వ వార్డు ఇంచార్జ్ లాలం మురళీకృష్ణ, , రావణాపల్లి రిజర్వాయర్ చైర్మన్ రుత్తల రాజేశ్వరరావు, శ్రీ దుర్గామల్లేశ్వర ఆలయ సభ్యుడు శ్రీను, యువత, మహిళలు పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం

నాగాపురం సర్పంచ్ యలమంచిలి రఘురామ చంద్రరావు

విశాలాంధ్రగొలు గొంద : మహిళల ఆరోగ్య సంరక్షణ లక్ష్యంగా దేశ వ్యాప్తంగా ప్రత్యేక వైద్య శిబిరాలు, అవగాహన సదస్సులు నిర్వహించడం అభినందనీయమని నాగాపురం సర్పంచ్ యలమంచిలి రఘురామ చంద్రరావు అన్నారు. శుక్రవారంకేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు " స్వస్త్ నారీ-స్వషక్త్ పరివార్ అభియాన్ "నినాదంతో తో నాగాపురంలో వైద్య శిబిరం నిర్వహించారు. కృష్ణదేవి పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి గాయత్రి, సిబ్బంది మహిళలకు వివిధ పరీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ రఘు రామచంద్రరావు మాట్లాడుతూ వైద్య ఖర్చులు తగ్గించడం, వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడానికి ఈ వైద్య శిబిరాలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. వీటిని మహిళలంతా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ వైద్య శిబిరంలో అదిక సంఖ్యలో మహిళలు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

గొర్రెలు, మేకల పెంపకందారుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-వి.మాడుగుల: గొర్రెలు, మేకల పెంపకందారుల సమస్యలు పరిష్కారం చేయాలని, ఎం.కృష్ణాపురం గ్రామంలో గొర్రెల పెంపకందారుల కుటుంబానికి చెందిన కోళ్ల వరహాలనాయుడుపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం మాడుగుల తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ గొర్రెల మేకల పెంపకం దారులు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ రమాదేవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు గంటా శ్రీరామ్ మాట్లాడుతూ ఎం.కృష్ణాపురం గ్రామంలో గొర్రెల పెంపకందారుల కుటుంబానికి చెందిన కోళ్ల వరహాలనాయుడుని అదే గ్రామానికి చెందిన సర్వేయర్‌గా పనిచేస్తున్న నీటిపల్లి రాము, ఆయన బంధువులు నీటిపల్లి నాయుడు, నీటిపల్లి రాజారావులు ఈ నెల 11న అతి దారుణంగా కిరాతకంగా పక్కా పగడ్బందీగా కర్రతో చితక్కొట్టి అతికిరాతకంగా వ్యవహరించిన వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కర్నాటక రాష్ట్ర ప్రభుత్వం వలే గొర్రెలు, మేకల పెంపకందారులకు రక్షణ చట్టం తీసుకురావాలని కోరారు. బిసి కార్పొరేషన్ సబ్సిడీతో ఆంధ్రప్రదేశ్ గొర్రెల మేకల అభివృద్ధి సహకార ఫెడరేషన్ రుణంతో జాయింట్‌గా 2,20,000 రూపాయలుతో రుణాలు ఇవ్వాలని, ఎన్‌సిడిసి రుణాలు 250 కోట్లులో రెండో విడత విడుదల చేసిన 88 కోట్లును వెంటనే విడుదల చేసి ఖర్చు చేయాలన్నారు. మూడో విడత 120 కోట్లు రూపా యాలు నిధులు వచ్చే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర బడ్జెట్లో గొర్రెలు మేకలు పెంపకందారులకు 10 వేల కోట్లు రూపాయలును కేటాయించి ప్రతి పెంపకందారునికి 50 శాతం సబ్సిడీతో 5 లక్ష రూపాయలు రుణం ఇవ్వాలన్నారు. గొర్రెల పెంపకం దారులు సహకార సంఘం వైస్ చైర్మన్ పెద్ద శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అన్ని జీవాలుకు అవసరం అయిన మందులను ఇస్తూ ఉచిత వైద్య సౌకర్యం కల్పించాలి.వర్షాకాలం సీజన్ మొదలవడంతో రాష్ట్రవ్యాప్తంగా అంటువ్యాధులు ప్రబలి గొర్రెలు మేకలు మృత్యువాత పడుతున్నాయన్నారు. దీనివలన పెంపకదారులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. వీటి నివారణ కొరకు వెంటనే గొర్రెలు, మేకల సంఖ్యకు అనుగుణంగా అవసరమైన అన్ని రకాల నాణ్యమైన టీకాలు, డీ వార్మింగ్ మందులు ఉచితంగా ఇవ్వాలన్నారు. సంవత్సరం ప్రణాళిక సిద్ధం చేసి సంవత్సరానికి 4 సార్లు నట్టల నివారణ మందులు, కనీసం రెండు సార్లు సాధారణ వాక్సినేషన్‌తో పాటు అవసరమగు ఇతర వ్యాక్సినేషన్ ఉచితంగా చేయాలన్నారు. ఆర్బీకేలకు నెలకు 10 వేల రూపాయల విలువైన పశు వైద్య మందులు ఇవ్వాలన్నారు. మందుల్లో కల్తీలను నివారించాలి, కల్తీలకు పాల్పడుతున్న కంపెనీలను రేటు కాంటాక్ట్ నుంచి తొలగించాలి సంఘం జిల్లా కార్యదర్శి గోకాడ దేముడు నాయుడు అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కోనా నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు ఉరిగిటి శివ సూర్యనారాయణ, ఏదిర అప్పారావు, మాజీ సర్పంచ్ మొల్లి అప్పారావు, చందక తాతారావు, బాలిబోయిన నారాయణరావు, పాతరపల్లి పెంటయ్య, యలమంచిలి రమణ, బర్ల నాగరాజు పాల్గొన్నారు.